
రాఘవ శుభలేఖల కట్ట చేతపట్టుకుని బంధువులను, స్నేహితులను ఆహ్వానించటానికి బయలుదేరాడు భార్య లలితతో పాటు. తన ముస్తాబు పూర్తి కాకుండానే హడావిడిగా బయలుదేరదీసినందుకు ఆయన భార్య కాస్త సణుగుతూనే ఉంది. దారిలో ఇవేమి పట్టనట్టు రిక్షా నడుపుతున్నాడు రిక్షావాడు. మొట్టమొదటి శుభలేఖ దేవుని దగ్గర ఉంచి పూజాదికాలైన తర్వాత తన పినతండ్రిని పిలవాలని చుట్టుపక్కల వాళ్లని వదిలేసి కాస్త దూరమైనా ముందుగా అక్కడికే వెడుతున్నాడు. అతని మనసంతా మేఘాల మీద తేలిపోతోంది.

ఇదివరకెప్పుడో యవ్వనపు తొలి రోజుల్లో లలితని చూసేందుకు మొదటిసారిగా పెళ్లి చూపులకని బయలుదేరినప్పుడు అతని మనసు అనేక ఊహల్లో విహరించింది. ఆ విహారం ఓ రెండేళ్లపాటు జరిగాక క్రమంగా నేల మీదికి దిగింది. తరువాత అప్పుడప్పుడు ఒడిదుడుకుల అలల తాకిడికి కృంగిపోయిందే గాని ఇంతగా ఈ మధ్యనెప్పుడూ రాఘవ మనసు గాలిలో తేలిపోలేదు. ఇప్పుడు రిటైరయిన రెండేళ్లకి సొంత ఇల్లంటూ ఒకటి ఏర్పరచుకొని దానికి గృహ ప్రవేశం చేయబోతున్న ఈ తరుణంలో అతని మనసు అలా అలా తేలిపోతోంది.



రిక్షాలో రాఘవ మనను అలా తేలిపోతూ ఉంటే లలిత నణుగుతూనే ఉంది. అవేమి అతనికి వినిపించ లేదు. రిక్షావాడు ఒటేలొచ్చింది. తమరేడదిగాలి? అని దాదాపు అరిచినట్లుగానే అన్నాడు. ఉలిక్కివడి న్పృహ లోనికి వచ్చాడు.

"బడ్డీకొట్టు వక్క నందులోకి పోనీ. ఆకువచ్చ మేట ఉంటుంది. దాని దగ్గరాపు!

రిక్ష వాడు నరిగ్గా తీసుకెళ్లి ఆకువచ్చ మేడ దగ్గర ఆపాడు. ఇన్నాళ్లు బాబాయిలా ఎప్పుడు సొంత ఇల్లు కట్టుకుంటానో అని ఆత్రంగా కళ్లు పెద్దవి చేనుకుంటూ ఆశగా కలయ చూసే రాఘవ ఇప్పుడు 'నేనూ ఓ ఇంటి యజమానిని కాబోతున్నాను. రేపట్నుంచి నేను సొంత ఇంట్లో ఎంచక్కా పూల మొక్కల్ని కాయగూర మొక్కల్ని పెంచుకుంటూ ముందున్న లాన్‌లో బాబాయిలా వడ క్కుర్చీలో జాలీగా కూర్చుని లలితను మరో కుర్చీలో కూర్చుండ బెట్టుకుని కబుర్లాడుకుంటాను' అన్న ధీమా మొహంతో తొణికినలాడుతుంటే చుట్టూ ఉన్న పూల మొక్కల్ని చూస్తూ గేట్లోంచి లోపలికి నడుస్తున్నాడు.

గేటు తలుపులు చప్పుడు విన్న రాఘవ బాబాయి 'రారా, ఇంకా పిలవటానికి రాలేదేమాని అనుకుంటున్నా నేను. ఆ మాటే మీ పిన్ని కూడా అంటోంది. అంటూ ఆప్యాయంగా వలకరించాడు. రాఘవ, లలిత వృద్ధ దంవతులకి పాదాభివందనం చేసి శుభలేఖ అందించారు. లలిత కుంకుమ దిద్దింది. మనసారా బాబాయి, పిన్ని ఆశీర్వదించారు. రేపట్నుంచే 'స్వగృహే' అని నంకల్పం చెనుకుంటావన్న మాట. అని చమత్కరించారు. ఇంట్లో వాళ్లందర్నీ మరీ మరీ రమ్మని పిలిచి రిక్షా ఎక్కి మిగతా ఇళ్లు పిలవటానికి బయులుదేరారు. నక్రమంగా అన్ని ఇళ్లూ పిలిచి వచ్చారు.

నిద్ర పోవటానికి ఉవక్రమించాడే గాని ఏవో ఆలోచనలు మునురుతున్నాయి రాఘవకు. మనను వెనక్కి పోతోంది. తండ్రి వదలిన బాధ్యతలు పూర్తి చేసిన తర్వాత నుంచి తాను కూడబెట్టుకున్న సొమ్ము తప్ప ఎక్కడా ఎవరూ అతనికి ఏ విధంగానూ సాయవడిన వారు లేరు. గవర్నమెంటు ఉద్యోగంలో వాళ్లు తిప్పినన్ని వూళ్లూ కిమ్మనకుండా తిరిగాడు. తక్కువ అద్దెలో ఇళ్లు తీసుకునే వాడు. అద్దె తక్కువకి వచ్చే పాత కొంపలని వినుక్కుంటూనే లలిత బాగు చేస్తుండేది. మరీ వర్షం ఇంట్లో కురుస్తుంటేనో లేదా ముఖ్యమైన తలుపులకి గడియలు విరిగిపోతేనో గాని రిపేరు చేయమని ఇంటి వాళ్లను అడిగేవాడు కాదు. అతనికి తెలును - రిపేర్లు చేయిస్తే అద్దె పెంచుతారని. కాస్త మంచి వాళ్లయితే మీరే రిపేరు చేయించుకుని అద్దెలో కట్టుకోండి అనేవాళ్లు. కొందరు 'చూద్దాం' అంటూ దాటేసేవారు. ఇంతలో ఏదో ఊరు బదిలీ. ఇలా జరిగేది. వానకురిసే ఇళ్లు, ఎలుకలు, వందికొక్కులు పాడు చేసే ఇళ్లు అయితే వాటిని బాగుచేయలేక లలిత అవస్థ వడేది. మరీ కష్టంగా ఉన్నప్పుడు కాస్త వినుక్కునేది. ఎప్పుడూ ఎత్తిపోయటాలు, బాగు చేయటాలే, శుభ్రమైన ఇంట్లో నివసించే గీత ఈ జన్మకి లేదేమో! తోటి వాళ్లని చూసి అయినా కొన్ని నేర్చుకోకపోతే ఎట్లా? ఇంతకూ నారాత ఇలా ఉంటే - అంటూ వినిపించీ వినిపించనట్లు వినుక్కునేది. అవి న్పష్టంగా వినిపించినా వినిపించనట్లుండే వాడు రాఘవ.



నా కవిత్వంలో ఇంకా మంటలు రేవమంటారా ఎడిటర్‌జీ?" అడిగాడు ఓ కుర్ర విప్లవకవి.

"వద్దు! రేగే మంటల్లో మీ కవిత్వం వేస్తే చాలా బాగుంటుంది" అంటూ ఎడిటర్ నమాధానం ఇచ్చాడు వినుగ్గా.

**పులిజాల రవీందర్‌రావు [వనస్థలిపురం]**

రిటైరయింతర్వాత వచ్చిన అన్ని రకాల డబ్బు కలిపి ఎలా అయితేనేం ఓ చిన్న పాకతో గూడా ఉన్న స్థలాన్ని కొన్నాడు. ఆ స్థలం అతనికి ఎందుకు నచ్చిందీ అంటే నీళ్లకిబ్బంది లేకుండా ఓ వంపు వస్తువులు దాచుకోటానికి పాక ఉండటమే కారణం. మంచిరోజు చూసి ఇంజనీరును కలిసి ప్లాన్ పూర్తి చేసి మునిసివల్ ఆఫీసులో ఇచ్చాడు. క్రింది లెవెల్లో నుంచి హైలెవెలు వరకు చేతులు తడిపి ప్లాన్ శాంక్షన్ చేయించుకున్నాడు.

ఓ నుముహూర్తాన శంకుస్థాపన పూజ చేశాడు. ఇలా వాకిట్లో ఇనక్కువ్ప కనిపించిందో లేదో అలా వచ్చివాల్తారు మునిసివలాఫీను సిబ్బంది మనల్నిబ్బంది పెట్టటానికి ఓ నుప్రభాతాన ఒకతను వచ్చి అంతా వరిశీలించి చూస్తూ "ఇల్లు కట్టడానికి వంపునీళ్లు ఎక్కువ వాడతారు గదా! అందుకు వర్మిషను తీనుకున్నారా! ఏదీ చూపించండి?" అని డబాయించాడు. నీళ్లున్నయ్యన్న ఆశతో స్థలం కొన్న రాఘవకు ఆ వంపులో నుంచి తాగటానికి రెండు మూడు బిందెల నీళ్లు కన్న ఎక్కువ రావన్న నంగతి వని మొదలు పెట్టిన రోజే తెలిసింది. వీళ్లు రాని వంపునకు వర్మిషనా అని తెల్లపోయి చూస్తున్నాడు. వక్క ఇంట్లో వాళ్లు దయతలచి వాళ్ల నూతిలో నీళ్లు వాడుకోమన్నారు కనుక వని సాగుతోంది. అదే అడిగాడు తడబబడుతూ. అయినా ఇలా అయితే ఎలాగండీ అంటూ ఓ పుస్తకం తీసి 'నాలుగు వందలు కట్టండి' అంటూ ఏదో రాయబోయాడు.

ఇంతలో మేస్త్రీ ఇవతలికి పిల్చి 'ఓ వంద వాడిమొహాన పారేయండి. మళ్లీ మన జోలికి రాడు. ఈయన కొత్తవాడిలా ఉన్నాడు. ఇది వరకటి గుమాస్తా సీటు మారేడేమో! ఆయనైతే నన్ను చూడంగానే నేనున్నానన్న ధీమాతో మాట్లాడేవాడు' అని నలహా ఇచ్చాడు.

జీవితంలో లంచం తీసుకోటం తెలీని రాఘవ మాట్లాడకుండా వంద రూపాయల లంచం రెండోసారి నమర్పించాడు.

అతడా నోటు చేతిలో వడేనరికి గుప్పెట గట్టిగా మూనుకుని 'నరేలెండి' అంటూ ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ వెళ్లాడు.

తర్వాత బిల్డింగు ఇనస్పెక్టర్లు వచ్చి 'ఇది ఇలా ఇక్కడెందుకు కట్టారు? ఇది ప్లానుకు వ్యతిరేకంగా ఉన్నట్టున్నది' అని ప్రతీదీ అడిగి తప్పులెంచటం మేస్త్రీ వక్కనే ఉండి నవ్వుతూ చేతులు నలుపుకుంటూ 'తమరు కాస్త చూడాలి మరి. మీ రుణం అయ్యగారుంచుకోరులెండి' అంటూ చెప్పటం - కొద్ది రోజులకు మామూలయి పోయింది.

అలాగే కరెంటు. అలానే డ్రైనేజి ప్లాను, ఇలా ఇన్ని బాలారిష్టాలు దాటి ఇల్లు కట్టటం పూర్తి చేశాడు. రాఘవ. లైఫ్ ఇన్సూరెన్స్ లోను బాగానే తెచ్చాడు. టూ బెడ్ రూము ప్లానుతో అటాచ్డ్ బాత్ రూముతో కొంచెం ఆధునికంగానే కట్టాడు. చుట్టూ ఖాళీ స్థలం ముందు గార్డెన్‌కి ఖాళీ స్థలం. వెనక కిచెన్ గార్డెన్‌కి జాగా ఉంచాడు. ఇటు నంప్రదాయం వదలకుండా అటు ఆధునికతకు దగ్గరగా ఉండేటట్లు ప్లాన్ వేయించి కట్టాడు.

తాను వడిన కష్టాలన్నిటిని ఇలా నెమరు వేసుకుంటుంటే ఎప్పుడు వట్టిందో కునుకు తెలీదు గాని దబదబ తలుపు బాదిన చప్పుడికి మెలకువ వచ్చింది. ఉలిక్కివడి లేచింతర్వాత పిల్లలు వచ్చే వేళగదాని గుర్తుకు వచ్చింది. హైదరాబాదు నించి కూతురు అల్లుడు, కొడుకు కోడలు, మనుమలు మనుమరాండ్రు కలిసి అంతా ఒక్కసారే వచ్చేశారు. ఇక వరనగా వస్తారు

**రచయితలకు సూచనలు**

★ ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధానికి వ్యాసాలు, కథలు, కార్టూన్లు, కవితలు, ఫోటోలు, జోకులు ఆహ్వానిస్తున్నాం.

★ మీరు వంపే ప్రతి రచనా స్వంతమేనన్న హామీ పత్రం రచనతో విధిగా జతపరచాలి. అనువాదాలూ, అనుసరణలూ అయితే రచనమూలం, రచయిత పేరు, ప్రచురితమైన పత్రిక వగైరా వివరాలు తెలియపరచడం తప్పనిసరి.

★ జోకులు మినహా ప్రచురించే ప్రతి అంశానికీ తగిన పారితోషికం ఉంటుంది.

★ ప్రచురణార్హం కాని రచనలు తిప్పివంపాలంటే తగినన్ని స్టాంపులు అంటించిన కవరు రచనలతో జత చేయాలి.

చుట్టాలు. తొందరగా వెళ్లకపోతే పాలు అయిపోతాయి అనుకుంటూ ఓసారి అందరినీ వలకరించి పాకెట్లకని బక్కెట్టు డబ్బులు తీసుకుని బయలుదేరాడు.

లలిత కాఫీ డికాక్షను తీయటం వగైరా వనులు మాట్లాడుతూనే చేస్తోంది.

పాలకి వెడుతుంటే దోవలో కొడుకన్న మాటలు గుర్తుకి వచ్చినయ్యి.

రిటైరయిన వెంటనే రావలసిన డబ్బు చేతికి రాక ముందు కాస్త ఇబ్బందిగా ఉండి డబ్బు నర్దుబాటు చేయమని కొడుక్కి రాస్తే ఓ రెండు వందలు వంపించి 'అక్కడ కాపురం అంతా ఎత్తివేసి ఇక్కడికి వచ్చేయండి. ఇక్కడ ఉండే మీరు పెన్షనుకి ప్రయత్నం చేసుకోవచ్చును. తమ్ముడికి కూడా ఓ ఉద్యోగం చూస్తాను. రిటైరయిన తర్వాత విడిగా ఎందుకు ఉండటం. డబ్బు కలిసి వస్తుంది గదా ! అని రాశాడు.

దాన్ని అర్థం చేసుకున్నాడు రాఘవ. ఆ మాటలు లలితతో చెప్తే 'చాకిరీకి నేను, బజారు వెచ్చాలు తేవటానికి మీరు. వచ్చేపెన్షను ఎదురిచ్చి చాకిరీ చేద్దాం వదండి' అని అన్నది.

ఇప్పుడు కొడుకు కొత్త ఇల్లు చూస్తే ఏమనుకుంటాడో! అనుకున్నాడు. నవ్వు వచ్చింది.

అనుకోనీ ఆ మాత్రం నా నంపాదనతో నేను నుఖవడకపోతే ఎట్లా? వచ్చిన దగ్గర్నుంచీ ఉమ్మడి కుటుంబంలో కష్టాలు తన కుటుంబంలోని ఆర్థిక బాధలతో నతమతమైపోతూ ఒక్కనాడు కూడా విశ్రాంతి ఎరుగని లలితను అలా కుర్చీవేసి లాన్‌లో కూర్చోబెట్టి తాను కాస్తంత విశ్రాంతి ఇవ్వకపోతే ఆమెను ఇంకెవ్వరు నుఖపెడతారు? అనుకున్నాడు.

పాలు తెచ్చాడు. మళ్లీ వనులలో వడ్డాడు.

బంధువులు, ముఖ్య స్నేహితులు వస్తున్నారు. వంటావిడ వంటచేసి పెడ్తుంటే అందరూ కలిసి వడ్డనలు వగైరాలు పూర్తి కానిస్తున్నారు.

పిల్లలు, బంధువులు కొత్త ఇంటిని చూసి వచ్చారు. ఇల్లు చాలా బాగుందని మెచ్చుకున్నారు.

పెద్దకొడుకు "చాల ఖర్చయినట్లుందే? అప్పు చేశారా?" అని అడిగాడు తండ్రిని.

"అవునురా ! ఎల్ఐసి వాళ్ల దగ్గర చేశాను. ఇంకా తెలిసిన ఒకరిద్దరు పెద్ద మనుమ్యుల దగ్గర కూడా తీసుకున్నాను".

"ఈ వయసులో ఇంత కష్టవడి ఇంత అప్పుచేసి కట్టకపోతే ఏం నాన్నా? రిటైరయిన నువ్వు తీర్చేదెట్లా? ఏదో ఓ రెండు గదులు - గవర్నమెంటిచ్చిన డబ్బులకు నరివడా - నాది - నా ఇల్లు అని అనిపించుకోటానికి కట్టుకుంటే బావుండేది".

తన కష్టానికి కొడుకు చూపించిన సానుభూతిని అర్థం చేసుకున్నాడు తండ్రైన రాఘవ. నమాధానంగా నవ్వేసి ఊరుకున్నాడు. తాను చేసిన అప్పు ఎవరిమీద ఆధారవడకుండా ఎలా తీర్చుకోవాలో వథకం ఎప్పుడో వేసుకునే ముందడుగు వేశాడు రాఘవ. అంతమాత్రం తెలియని వాడుకాదు. పిల్లలతత్వం, మాట తీరు తెలునుకోలేనివాడుకాదు.

తెల్లవారి ముహూర్తం వేళకి అందరూ ముస్తాబయి కావలసిన సామాన్లన్నీ నర్దుకుని ఆటోలు ఎక్కారు. కొత్త ఇంటికి కాస్త దూరంగా ఆటోలు ఆపించి మేళంవాళ్లని దిగమని చెప్పాడు ముందుగా. వాళ్లు బాజా మొదలెట్టారు.



బస్సు రావడానికింకా అరగంట టైముందట. అంతవరకూ ఇక్కడ ఏం చేస్తాం?

అదిగో అక్కడ బాయ్స్ నిలబడ్డారు. అలా వెళ్లి నిల్చుందాం. ఒక్కొక్కడూ నిన్నూ రంభా అనీ నన్ను మేనకా అని పొగుడ్తుంటారు. కాసేపు కాలక్షేవం.

భోశ్రీ - హైదరాబాద్

ఆడవడుచు పూర్ణకుంభం కవ్వం వుచ్చుకురాగా తను, భార్య దేవుని వటాలు వుచ్చుకుని బయలుదేరారు. తక్కిన ముత్తైదువలు వనువుకుంకాలు, వళ్లు, తమలపాకులు వగైరా శుభప్రదమైన వస్తువులన్నీ తీనుకొని పురోహితుల వారు స్వస్తి వాచకాలు వఠింస్తుండగా ఇంటి ముందు చేరారు.

పురోహితుడు చెప్పినట్లు గుమ్మడికాయ కొబ్బరి కాయ గడవముందు కొట్టి దేవతా వటాలతో దైవ నామ న్మరణతో మంత్రోచ్చారణతో కుడికాలు లోవలపెట్టి ఇంట్లో ప్రవేశించారు.

తతిమ్మా తంతు అంతా చక్కగా పూర్తి చేయించారు పురోహితులు. "స్వగృహే !" అనే నంకల్పంతో పూజ చేనుకుంటుంటే మహదానందంగా వుంది రాఘవకు.

నత్యనారాయణ స్వామివ్రతం. వేంకటేశ్వర స్వామి దీపారాధన పూర్తి అయ్యాయి. ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన బంధుమిత్రులకు ఇచ్చిన విందు భోజనం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. జీవితంలో ఇంతవరకూ పైసా పైసా లెక్కబెట్టి ఖర్చుచేసే రాఘవ ఇంత అధునాతనంగా ఇల్లుకట్టి ఇంత చక్కటి విందు ఇచ్చాడంటే అందరికీ ఆశ్చర్యంగానే ఉంది. ఇంతవరకు ఇలా కూడబెట్టబట్టే ఇప్పుడిలాటి అవకాశం వచ్చిందని అనుకుంటున్నాడు రాఘవ.

విందుకు హాజరైన స్నేహితులను నంతోషంగా సాగనంపాడు. ముఖ్యమైన వనులున్న బంధువులు కూడా కొందరు వెంటనే వెళ్లిపోయారు. బాబాయిని, పిన్నిని నాల్గు రోజులుండమన్నాడు. వాళ్ల దగ్గరకు "తాతయ్యా !" అంటూ రాఘవ కొడుకు వచ్చాడు. నంతోషంతో ఆయన 'మీనాన్న ఎంత చక్కగా కట్టించాడో చూశావురా' అన్నాడు మాట వరనకి.

"అన్నీ బాగానే ఉన్నాయి తాతయ్యా ! కానీ ఇక్కడుండేది ఎవరంటా? ఓ అయిదారేళ్లుండ గలరేమో అమ్మా నాన్న. నేనా పాతికేళ్ల దాకా హైదరాబాద్ వదలి రాలేనుగదా ! ఏమిటో ఈ వయసులో ఇంత అప్పు చేసి..." అంటుండగానే... 'ఓరే ! నీకు తెలియదురా వాడెన్ని కష్టాలు వడ్డాడో. వాడు కావాలనుకున్నాడు. కట్టుకున్నాడు. ఎదురుగా ఏమనకు మీనాన్న చిన్నబుచ్చుకుంటాడు ! అన్నాడు.

మర్నాటికి ఇంకొంతమంది బంధువులు వెళ్లిపోయారు. వంటపాత్రలు, షామియానాలు తిరిగి ఇచ్చేశాడు. అందరూ నిద్రపోయాక వద్దు పుస్తకం ముందేనుకుని ఖర్చులు చూనుకున్నాడు. చివరకు వడుకోబోతూ తలుపులన్నీ నరిగ్గా వేశారో లేదోనని చూనుకుని వస్తున్నాడు.

అంతా చీకటి! మనక వెన్నెల కాంతి తవ్ప దొడ్లో ఏమీ లేదు. లైట్లన్నీ ఆర్పేసివున్నాయి. ఎవరివో మాటలు వినవస్తుంటే అలానే నిలబడ్డాడు.

'మొత్తానికి చాలబాగానే కట్టించాడే ఇల్లు! మీ మావగారి పిసినారితనం చూసిన నాకు మతి పోతోంది ఎలా ఇంత ఖర్చుపెట్టాడా? అని.

"నరే కావాలనుకున్నారు. కట్టుకున్నారు. ఇంత డబ్బుండి కూడ హైదరాబాదులో స్థలం కొనుక్కుంటాము కాస్త సాయం చేయండి అంటే పైసా సాయం చేయనని చెప్పేశారు. ఇక్కడ ఇంత ఖర్చుపెట్టి కట్టారు. ఎవరుంటారిక్కడ' హైదరాబాదులో ఈ ఇల్లు కడితే అంతా కలిసి అక్కడే వుండేవాళ్లం గదా! అలా ఎంత నచ్చచెప్పినా వినలేదు' అన్నది కోడలు.

ఆ నంభాషణ సారాంశం విన్నతర్వాత మనను చివుక్కుమన్నది. కూతురి కంటె మిన్నగా చూసిన కోడలు ఇలా వెనక మాటలంటుందని ఊహించలేదతడు.

దక్షిణంవేపు తలువులు వేసి ఉన్నాయోలేదో అని అటు వెళ్ళాడు. అక్కడ చిన్నకొడుకు కూతురు మాట్లాడుతున్నట్లు తెలిసింది గొంతు నవ్వడిని బట్టి.

చిన్నకొడుకంటున్నాడు. "నా తోటి వాళ్లందరూ ఫారిన్ వెడుతున్నారు. ఈ డబ్బెట్టి ఇల్లు కట్టకపోతే నన్ను ఫారిన్ వంపించవచ్చుగదా! అక్కడ చదువైన తర్వాత ఉద్యోగంలో చేరి నేను డాలర్లు నంపాదించి వంవనా తనకి? అప్పుడు ఆ డబ్బుతో ఇల్లు కట్టుకోరాదా! అక్కడికీ నోరుతెరచి అడిగినా లాభం లేకపోయింది.

'ఉరేయి తమ్ముడూ! నువ్వు అలా అనుకుంటే నేనేమనుకోవాలి. కాలేజికి వంపి నన్నా చదివించలేదు. ఉద్యోగం వచ్చినవాడైతే ఎక్కువ కట్నం అడుగుతాడని మీ బావ ఉద్యోగంలో చేరకముందే నన్నిచ్చి పెళ్లి చేశారు. అదేమంటే సిద్ధంగా వున్న మేనరికాన్ని ఎన్నాళ్లు అవుతాము అని అందరికీ నర్దిచెప్పారు. అప్పుడు ద్యోగం లేదు. ఇప్పుడు మీ బావ పెద్ద ఆఫీనరు గదా! ముచ్చటకో స్కూటరైనా కొని ఇవ్వరాదా ఇప్పుడు. నువ్వు చూశావో లేదో అమ్మ చేతికి రెండు జతల గాజులు కూడా చేయించారు. నాకు పెళ్లైన తర్వాత ఒక్క కాను బంగారమన్నా కొనిచ్చారా! ఇప్పుడనిపిస్తోంది నాకు ప్రవంచాన్ని చూస్తుంటే. అనలు నా ఈడు వాళ్ళకి ఈ రోజుల్లో పెళ్లిళ్లే కావట్లేదు. వాళ్లు ఎంత చక్కగా హుషారుగా కాలక్షేవం చేస్తున్నారో! నేను వదహారేళ్లప్పట్నుంచి నంసారం బురదలో కూరుకుపోయా! ఇంతకూ నా ఖర్మ' అంటోంది కూతురు.

హృదయం కలుక్కుమన్నది రాఘవకు. వాళ్లపై బాగా కోపం వచ్చింది. వాళ్లు అనుకున్నందుకు గాదు. ముందు మంచిగా నటిస్తూ వెనక ఇన్ని కుళ్లుమాటలు అనుకుంటున్నందుకు కోపం, బాధా రెండు చుట్టుముట్టాయి.

ఇక భార్య అభిప్రాయం ఎలా వుందో! అది తెలియకుండా ఉండాలనే కోరుకున్నాడు.

కొంత ఆలోచించాక వాళ్లు అన్నదాన్లోనూ తప్పు లేదేమోనని అనిపించింది. తనవరంగా ఆలోచించుకున్నాడు. వాళ్లు వాళ్లవరంగా ఆలోచించుకుంటున్నారు.

కాని ఇదంత వాళ్లది కాదా. వాళ్లకోసమే కదా తను కూడబెట్టింది. తను వడ్డ కష్టాలు వాళ్లకి రాకూడదనేగా కష్టవడి కూడబెట్టి ఇల్లు కట్టింది.

ఇదంతా మనది. మన కోసమే రిటైరయినా నాన్న కష్టవడుతున్నాడు అన్న ఆలోచన వాళ్లకెందుకు రావటంలేదు? ఆ భావన వాళ్లకు కలగనందుకు బాధతో మూలిగింది అతని మనను. ●